RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం


మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 307 పేజీలు - 08 సోమవారం 29 సెప్టెంబర్ 2025

## రూ. ౭.౭౭ కోట్ల కరెన్సీ నోట్లతో దుర్గా మహాలక్ష్మి అలంకారం



**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,సెప్టెంబర్ 28:** దసరా నవరాత్రి ఉత్సవాలు మహబూబ్‌నగర్ జిల్లాలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల 7వ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పాలమూరులోని బ్రాహ్మణ వాడి శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయ నిర్వాహకులు అమ్మవారిని రూ. 7,77,77,777.77 కరెన్సీ నోట్లతో అలంకరించారు.జిల్లా కేంద్రంలోనో రవీంద్రనగర్‌లో ఉన్న శీతలాదేవి ఆలయం, శ్రీనివాసకాలనీలోని వాసవిమాత ఆలయం, కుర్వునిశెట్టి కాలనీలోని తోట మైసమ్మ ఆలయం, నవాబ్‌పేట మండలం పర్వతాపురం మైసమ్మ దేవాలయం, కోయిలకొండ మండలం సూరారం, మూసాపేట మండలం నంది పేటలో అమ్మవారి ఉత్సవాలు వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నిత్యం పూజా కార్యక్రమాలతో పాటు తీర్థ, ప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు. పలు మంటపాల వద్ద చిన్నారుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

### - ముగ్గురు మావోయిస్టులు మృతి



**తొలి అక్షరం/రాయ్‌పూర్, సెప్టెంబర్ 28:** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో తుపాకులు గర్జించాయి. చింద్‌ఖేడ్ అటవీ ప్రాంతంలో తూటాల వర్షం కురిసింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు సంభవించాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురుకాల్పులు కాంకేర్ ఎస్పీ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగింది. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.





## నష్టపోనివ్వం..

# కష్టపడనివ్వం..

మూసీనది పునరుజ్జీవానికి సహకరించండి

మహానగర మాయగాళ్ల మాటలు నమ్మకండి : పరివాహక ప్రాంత పేదలకు సీఎం రేవంత్‌రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** మూసీనది పరివాహక ప్రాంత పేద ప్రజలను నష్టపోనీవ్వం.. కష్టపడనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మూసీనది అంటే ముగ్గురు అన్నట్టుగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ నది పునరుజ్జీవనానికి పేదలు సహకరించాలని కోరారు. మహానగరంలో మిగతా2లో...



## ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

### - 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ పిలుపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్ ' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయంసమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని అన్నారు.దేశ స్వయంసమృద్ధి కోసం స్వదేశీ తయారీ మిగతా2లో...

## పాక్‌తో ఉత్కంఠ పోరు..

## ఆసియా కప్ భారత్ సొంతం



2లో

## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు..

# నల్లమల నక్క

**తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసమే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నాడు**

**హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బాకీ కార్డులతో బుద్ధి చెప్పాలి**

**కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

**రేవంత్‌రెడ్డి పుట్టిన గడ్డం నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం అచ్చంపేట జన గర్జనలో కెటిఆర్ వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/అచ్చంపేట: సెప్టెంబర్ 28:** తెలంగాణలో ఉన్న ది బిజెపి కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని.. నల్లమల్ల పులినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తుతో కృష్ణా నీళ్లను పాలమూరుకు రాకుండా అడ్డుకునే కుట్ర చేస్తుంది. దాన్ని అడ్డుకునే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నించారు. ఆదివారం అచ్చంపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అ చ్చంపేట జనగర్జన బహిరంగ సభ నిర్వహించారు. మిగతా2లో...

### వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న

## పవన్‌కు పరామర్శ !



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వచ్చారు. గత కొన్ని రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మిగతా2లో...




## బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: సెప్టెంబర్ 28:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం మిగతా2లో...



## తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

### హెచ్చరించిన వాతావరణశాఖ..

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. పశ్చిమ విదర్భ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం దాదాపు పశ్చిమ దిశకు కదిలి అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6కిలోమీటర్ల వరకు విస్తరించి నైరుతి వైపునకు ఎత్తుకు వంగి ఉందని.. ఇది రాబోయే 24గంటల్లో బలహీనపడుతుందని తెలిపింది. ఆదివారం నుంచి మంగళవారం మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా పశ్చిమం వైపు కదులుతూ అక్టోబర్ ఒకటి నాటికి గుజరాత్ తీరం వెంబడి ఈశాన్య అరేబియా సముద్రం

మిగతా2లో...

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను

## అందుబాటులో ఉంచండి..

### - అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు




**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని

మిగతా2లో...

## తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి



**విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హైకోర్టులో పిటిషన్**

**మృతుల కుటుంబాలకు విజయ్ రూ.20 లక్షల చొప్పున సాయం**

**పోలీసుల నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ**

**తొలి అక్షరం/చెన్నై:సెప్టెంబర్ 28:** ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఆదివారం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. కరూర్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో తొక్కిసలాట దుర్ఘటనపై దర్యాప్తు చేయాలని సీబీఐ లేదా సిట్‌ను ఆదేశించాలని కోరింది. జస్టిస్ దండపాణి సమక్షంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ దుర్ఘటనలో 40 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. సోమవారం తమ పిటిషన్‌పై విచారణ జరుగుతుందని టీవీకే నేతలు చెప్పారు.**మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు** తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు విజయ్ ఆదివారం ప్రకటించారు. "మీరు అనుభవిస్తున్న నష్టానికి ఇది పెద్ద మొత్తం కాదు. మీకు జరిగిన నష్టాన్ని మరొకదానితో పూడ్చలేమని నాకు తెలుసు. ఈ సమయంలో మీ పక్కన ఉంటూ, మీ విచారాన్ని పంచుకోవడం నా కర్తవ్యం" అని ఎక్స్ పోస్ట్‌లో విజయ్ తెలిపారు. గాయపడినవారు సత్వరం కోలుకోవాలని ఆకాంక్షించారు. **నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ** కరూర్ బహిరంగ సభ నిర్వహణ కోసం విధించిన కొన్ని నిబంధనలను ఆ పార్టీ ఉల్లంఘించిందని ఏడీజీపీ డేవిడ్సన్ దేవాశీర్వాదం చెప్పారు. తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రాళ్లు విసరడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు టీవీకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. సభాస్థలిని వేరొక చోటుకు మార్చుకోవాలని తాము చెప్పామని, అందుకు టీవీకే పార్టీ నేతలు అంగీకరించలేదని తెలిపారు. విజయ్ 5 గంటలకుపైగా ఆలస్యంగా సభకు వచ్చారని తెలిపారు.**మృతుల కుటుంబాలకు స్టాలిన్ పరామర్శ..** ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్

మిగతా2లో...

## ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఆలిండియా రేడియోలో మాట్లాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు.మహాత్మాగాంధీ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించారని ప్రధాని తెలిపారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏండ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని అన్నారు.

## పాక్‌తో ఉత్కంఠ పోరు.. ఆసియా కప్ భారత్ సొంతం

ఉత్కంఠ భరింతగా సాగిన ఆసియా కప్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. దుబాయ్ స్టేడియం వేదికగా పాక్‌తో జరిగిన తుది పోరులో విజేతగా నిలిచింది. పాక్ నిర్దేశించిన 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని (19.1 ఓవర్లకు ఆలౌట్) ఐదు వికెట్‌ల తేడాతో భారత్ దిగ్విజయంగా ఛేదించింది. మొదట్లోనే అభిషేక్ శర్మ, సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్‌ను కోల్పోయి చిక్కుల్లో పడిన భారత్‌ను విజయ తీరాలకు చేర్చడంలో తిలక్ వర్మ కీలకంగా వ్యవహరించాడు. 53 బంతుల్లో 69 పరుగులు చేసి మర్చిపోలేని విజయాన్ని అందించాడు. తిలక్‌తో కలిసి సంజూ శాంసన్ (24), దూబే (33) కీలక భాగస్వామ్యాల్ని నెలకొల్పారు. సరైన సమయంలో దూబే బౌండరీలు సాధించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పాక్ బౌలర్‌లలో ఫహీమ్ అష్రాఫ్ మూడు వికెట్లు, అబ్రార్ అహ్మద్, షహీన్ అఫ్రీదీ చెరో వికెట్ తీశారుమొదట బ్యాటింగ్‌కు దిగిన పాక్ 146 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా (57), ఫకార్ జమాన్(46) రాణించారు. మొదట్లో పటిష్ఠ స్థితిలో కనిపించిన పాక్ మిడిల్ ఓవర్స్‌లో భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేక కేవలం 146 పరుగులకే చతికిల పడింది. వరుసగా వికెట్లు కోల్పోయి ఓటమికి చేరువైంది. భారత్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ ఏకంగా 4 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించాడు. పాక్ జట్టులో ఫర్హాన్, ఫకార్, సైమ్ (14) మాత్రమే రెండంకెల పరుగులు చేయగలిగారు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్‌కు పరామర్శ !

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పవన్ వైరల్ జ్వరంతో బాధపడుతున్నట్లు ఐదు రోజుల క్రితం ఏపీ డిప్యూటీ సీఎం కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. వైద్యులు విశ్రాంతి అవసరమని సూచించినప్పటికీ మంగళవారం శాఖాపరమైన అంశాలపై అధికారులతో టెలికాన్ఫరెన్సులు నిర్వహించినట్లు ప్రకటించింది.

## బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

నాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారుఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజకవర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

## తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కరూర్‌లో పర్యటించారు. టీవీకే బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడినవారిని పరామర్శించారు. తమిళనాడు చరిత్రలో ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఇంత ఎక్కువ మంది ఎన్నడూ మరణించలేదన్నారు. ఇటువంటి విషాదం ఎన్నడూ జరగకూడదన్నారు. ప్రస్తుతం ఐసీయూలో 51 మంది చికిత్స పొందుతున్నారు.

## గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యాయి. తుది ఫలితాల జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది టీజీపీఎస్సీ. ఒక వెకెన్సీని విత్ హెల్డ్‌లో పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

(మొదటి పేజీ తరువాయి)

మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సెప్టెంబర్ 30న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. దాని ప్రభావంతో అక్టోబర్ ఒకటిన ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు.దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని అధికారులు వివరించారు.

# నష్టపోనివ్వం.. కష్టపడనివ్వం..

(మొదటి పేజీ తరువాయి)

మహా మాయగాళ్లు ఉంటారనీ, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మాయమాటలు చెప్పి ప్రభుత్వ భూములను అగ్గువ, సగ్గువకు అమ్మితే కొనవద్దని సూచించారు. పేదలకు ఎలా మేలు చేయాలో సూచించాలని కోరారు. హైదరాబాద్ అంబర్‌పేటలో పునరుద్ధరించిన బతుకమ్మ కుంట చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం చెరువులో బతుకమ్మలు వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వాములను చేసినప్పుడే బతుకమ్మ పండుగకు నిండుదనం వస్తుందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు తన జీవితాశయంగా ఈ కుంట విముక్తి కోసం పోరాడారని గుర్తు చేశారు.హైడ్రా ఏర్పాటు చేసినప్పుడు కొంతమందికి అర్థం కాలేదనీ, మరికొంత మందికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునేందుకే ప్రయత్నం చేశారని విమర్శించారు. హైడ్రా ఏర్పాటు చేస్తే చాలా మంది తమ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తు చేశారు. ఒడిదుడుకులు వచ్చినప్పుడు సమయస్ఫూర్తితో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ డ్రైనేజీ వ్యవస్థ రెండు సెంటీమీటర్ల వర్షాన్ని తట్టుకునేందుకు మాత్రమే ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. వర్షం వస్తే గంటలో మూసీ పరివాహక కాలనీలు జలమయమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా ఈ నగరాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు జీవధారగా ఉన్న మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను విడిపించడం, నాలా లను విస్తరించడం, మూసీ పునరుజ్జీవనం చేయడం తమ ప్రభుత్వం లక్ష్యమని పునరుద్ఘాటించారు.రాజకీయాలకుతీతంగా మూసీ పునరుజ్జీవా నికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. 'కొంత మందికి పేదరికం ఎక్స్‌కర్షన్ లాంటిది. కానీ తమకు అలా కాదు. పేదరికం విలువ ఏమిటో నాకు తెలుసు' అని సీఎం వివరించారు. అంబర పేట మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు పునరావాసం కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదేశించారు.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బతుకమ్మ కుంటకు వి.హన్మంతరావు పేరు పెట్టాలనే స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచనమేరకు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాడు హన్మంతరావు సూచన మేరకే ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మార్చామని గుర్తుచేశారు. ఆయన గౌరవానికి భంగం కలగకుండా సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకెళ్తామని సీఎం చెప్పారు.

**ఇదొక అద్భుతం ఘట్టం : హైడ్రా కమిషనర్ రంగనాథ్**

బతుకమ్మ కుంట పునరుజ్జీవం వంటి అద్భుతం ఘట్టంలో హైడ్రా భాగస్వామికావడం సంతోషకరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. గతంలో బతుకమ్మ కుంట కబ్జాకు గురై మాయమైందన్నారు. కంపచెట్లు, బీర్ల బాటిల్, చెత్త, చెదారంతో నిండిపోయిందని చెప్పారు. ఇక్కడికి రావాలంటే మాస్కులు పెట్టుకుని వచ్చే పరిస్థితులు ఉండేవన్నారు. బతుకమ్మ కుంట మొత్తం 16 ఎకరాల విస్తర్ణంలో ఉండేదనీ, ప్రస్తుతం ఐదెకరాల్లో మాత్రమే చెరువు పునర్జీవం పోసుకుందని వివరించారు. మిగతా భూమిలో పేదలు ఇండ్లు కట్టుకున్నారనీ, సీఎం ఆదేశాలమేరకు హైడ్రా పేదల జోలికి పోలేదని చెప్పారు.హైదరాబాద్‌లో రూ.50వేల కోట్ల విలువైన 900 ఎకరాల భూములను హైడ్రా రక్షించిందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి ఉన్నతాధికారు లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ప్రజా గాయకులు విమలక్క, కనకవ్వ పాటలు పాడి అలరించారు. హైడ్రా రూపొందించిన ప్రత్యేక పాటను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల నక్క

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు కేటీ రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన రేవంత్ రెడ్డి రోజుకు మాట మాట్లాడుతున్నారు. ఒక రోజు పేద రైతు కుటుంబానికి చెం దిన వ్యక్తి సీఎం అయితే కేసీఆర్‌కు నచ్చడం లేదని.. మరోసారి మా తాత పోలీస్ పటేల్, మాది చాలా పెద్ద కుటుంబమని చెప్తున్నాడు. ఆయన చూస్తే అతనిలో ఒక అపరిచితుడు ఉన్నాడని అనిపిస్తుంది. పొద్దున రాము, సాయంత్రం రేమో.. ఇలా ఒక్కరోజులో రెండు విధాలుగా వ్యవహరిస్తున్నాడు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన అచ్చంపేట గడ్డ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం చేస్తున్నాము. రాష్ట్ర ప్రజలు రాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకు తగిన బుద్ధి చెప్తారని నమ్మకం ఉందనీ ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదిపై రూ. 70 వేల కోట్లు ఖర్చు చేసి ఎత్తు పెంచి.. కృష్ణా జలాలను కిందికి రా కుండా కుట్ర చేస్తుంది. దీనివలన పాలమూరు, నల్గొండకు నీళ్లు రాకుండా అడ్డుకుంటే సీఎం ఏం చేస్తున్నాడని నిలదీశారు.ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన హామీల బకాయి గురించి. కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంచబోతున్నామని తెలిపారు. కేవలం మహాలక్ష్మి పథక కింద ఒక్కో ఆడబిడ్డకు రూ. 55 వేల బకాయి ఉందన్నారు. రైతుబంధు కెసిఆర్ ఉన్నప్పుడు నాట్లప్పుడు.. రేవంత్ రెడ్డి ఉంటే ఓట్లు పడుతుందని ఆరోపించారు. ఢిల్లీలోని కేంద్ర ప్రభు త్వం తనకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా దొంగలా చూస్తున్నాడని రేవంత్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నా డు. దొంగను దొంగలను చూస్తారు. ఓటుకు నో టు కేసులో రూ.50 లక్షలతో దొరికిన దొంగను దొంగలా చూడకుండా మరి ఎలా చూస్తారు. చెప్పులు ఎత్తుకుపోతాడని ఢిల్లీలో అపాయింట్మెంట్ ఇవ్వడం లేదమోనని చమత్కరించారు.

# డిసెంబర్‌లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం

### స్కిల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం
### సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచబోతున్న ఫ్యూచర్ సి టీ చరిత్రలో ప్రత్యేక స్థానం సం పా దించుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఫ్యూచర్ సిటీకి కేంద్ర బిం దువుగా నిలిచే డెవలప్మెంట్ భవనంను డిసెంబర్ లోగా పూర్తి చేస్తా మని, అదే సందర్భంలో స్కిల్ యూ నివర్సిటీని సైతం పూర్తి చేస్తామని సీఎం కీలక ప్రకటన చేశారు. డెవల ప్మెంట్ భవనం పూర్తి కాగానే అ ప్పు డు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపా లు నిర్వహిస్తామని చెప్పారు. ప్ర పంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబ డులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యా లయంలోనే కూర్చుని మాట్లాడు తానని తెలిపారు. ఆనాటి రాజ్యం అవసరాలకు దక్షిణ మూసి అనువైన ప్రాంతంగా గుర్తిం చి 436 సంవత్సరాల క్రితం సుసం పన్నమైన, ప్రపంచపటంలో స్థానం దక్కించుకున్న హైదరాబాద్ నగరం రూపుదిద్దుకుంది అన్నారు.ఈ నగర నిర్మాణ సమయంలో కు లీకుతుబ్షా దేవుని ప్రార్థిస్తూ దేవా న దులన్నిటిని చేపలతో నింపినట్టు నా నగరాన్ని జనాభాతో నింపండి అని ప్రార్థించాడని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కులి కుతు బ్ షా హై దరాబాద్ నగరాన్ని ఎలా నిలబెట్టా రో.. ఫ్యూచర్ సిటీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభు త్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ఈరోజు శంకుస్థాపన చేస్తూ పిలుపునిచ్చిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ టెక్నాలజీ తో కూడిన అనేక కా ర్యక్రమా లతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోంది ఆశీర్వదించమని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానంతో అంతా కదిలి వచ్చాం అన్నారు. వారి ఆహ్వానంతో కులీ కుతుబ్ షా నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి అన్నారు.ఫ్యూచర్ సిటీ దేశానికే కాదు ప్ర పం చానికే తలమానికం కాబోతోంది, ఈ సిటీ ద్వారా ఈ పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప వైద్య, విద్యా సంస్థలు రా బోతున్నాయి అన్నారు. పనుల కో సం దేశ, విదేశాల్లో తిరిగి మంచి శాంతి భద్రతలతో స్థిర నివాసం ఎ క్కడ అంటే ఫ్యూ చర్ సిటీ అని చె ప్పుకునే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉంది అన్నారు. గొప్ప సంకల్ప బ లంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మొదలు పెట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణ కా ర్యక్రమం త్వరితగతిన పూర్తి కావాలని ఆ దేవుని కోరుకుంటున్న ట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సిటీ నిర్మాణంలో ఈ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని, చరిత్రలో నిలిచిపోయే నగరం దేశానికే కాదు ప్రపంచానికే తలమానికం అన్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూదిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా ప్రపంచంలోని ఇతర నగ రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుంద న్నారు. రాబోయే రోజుల్లో ప్రణా ళి కాబద్ధమైన నగరం అంటే 'భారత్ ఫ్యూచర్ సిటీ' గుర్తుకొస్తుందని గుర్తు చేశారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగం యావత్తు ఆయన మాటల్లోనే..'లివ్ - లెర్న్ -వర్క్ - ప్లే' అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశా లలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చో ట ఉండేలా అంతర్జా తీయ ప్రమా ణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చే యబోతున్నాం. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ.ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావ రణానికి ఎలాంటి హాని జరగదు.రేపటి తరాల కోసం, తెలంగాణ కో సం చిత్తశుద్ధితో నిరంత రం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వ ంతో కలిసి నడవా లని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. మమ్మల్ని ఆశీర్వది ంచాలని కో రుతున్నా. 'భారత్ ఫ్యూ చర్ సిటీ' నిర్మా ణంలో పాలు పంచుకుని... రాష్ట్రాభి వృద్ధిలో భాగస్వా మ్యం కావాలని ఆహ్వానిస్తున్నానని పేర్కొన్నారు.

# విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించాం: చంద్రబాబు



**తొలి అక్షరం/అమరావతి: సెప్టెంబర్ 28:**పార్టీ కార్యకర్తలైనా.. నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు అని అన్నారు. టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలతో సిఎం టెలికాన్ఫరెన్స్ జరిపారు. సిఎంతో టెలీకాన్ఫరెన్స్ లో గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11మంది వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారని, వైసిపి ఎమ్మెల్సిలు సభకు రావడం ఇదేం ద్వంద వైఖరి అని విమర్శించారు. వైసిపి అసమర్థవిధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పెరిగిందని, విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించామని పేర్కొన్నారు. తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని, భవిష్యత్తులో ప్రజలపై రూ. వెయ్యి కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని తెలియజేశారు. జిఎస్టి సంస్కరణలపై ప్రజలకు కార్యకర్తలు వివరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలని అన్నారు. కూటమి జిఎస్టి సంస్కరణల ఉత్సవ్ ప్రచారం చేపట్టాలని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 13 ఏళ్ల తర్వాత .. పాత జ్ఞాపకాలు
- మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పునాదులు..



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 28:–** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, స్నేహబంధాలను బలపరచుకుంటూ, ఆనందోత్సాహాలతో ఆత్మీయంగా నిర్వహించుకునే ఒక కార్యక్రమం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విద్యార్థులకు జీవితంలో కొన్ని బంధాలు కాలంతో మారిపోతాయి, కానీ కొన్ని కాలాన్ని దాటి నిలిచిపోతాయి. విద్యాసంస్థతో, గురువులతో స్నేహితులతో ఏర్పడిన బంధం అలాంటిదే. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, మనం తిరిగి ఆ పవిత్ర స్థలాన్ని దర్శించుకునే యాత్ర. ఇక్కడ విద్యను మాత్రమే కాదు, జీవన మార్గాన్ని, ధర్మాన్ని, సేవా భావాన్ని నేర్చుకున్నాం. ఈ పునఃసంధానం, ఆత్మకు ఆనందాన్ని, బంధాలకు బలాన్ని, సమాజానికి సేవా సంకల్పాన్ని అందిస్తుంది. మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2012,2013,2014 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకున్న విద్యార్థులు ఆదివారం మరిపెడ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో అత్మీయ సమ్మేళనం పాట పాటలతో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరికొకరు పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు చలపతిరావు దేవేందర్ రెడ్డి సంధ్యారాణి శంకర్ శ్రీనివాస్ సంధ్యారాణి తులసీదాస్ కవిరాజ్ శంకర్ లక్ష్మణ్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

# మదర్ డెయిరీ డైరెక్టర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం

- మదర్ డెయిరీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చుక్కెదురు మూడింట రెండు స్థానాలు బీఆర్ఎస్ కైవసం
- ఫలించిన గొంగిడి మహేందర్ రెడ్డి వ్యూహం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:**నల్లగొండ–రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి ంది. మదర్ డెయిరీలో ఖాళీ అయిన 3 డైరెక్టర్ స్థానాలకు హయత్‌నగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు ఇద్దరు గెలవగా, కాంగ్రెస్ మద్దతుదారుల్లో ఒక్కరు మాత్రమే విజయం సాధించారు.రాజకీయ అపర చాణిక్యుడు, రైతు బాంధవుడు, కార్మిక కర్షక నేత ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడింట రెండు స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకున్నది. ఆలేరు నియోజకవర్గం రాజపేట మండల బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ 240 ఓట్లతో మదర్ డెయిరీ చరిత్రలో కనివిని ఎరుగని మెజార్టీ సాధించారు.మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి 154 ఓట్లతో జయకేతనం ఎగురవేశారు.

# దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాలు 6వ రోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువ నాయకులు ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ 10వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ ,23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుల మతాలకు దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశంలో లౌకికతత్వానికి భిన్నత్వంలో ఏకత్వంలో సాంప్రదాయ పరిస్థితులను అనుసరించి భువనగిరిలో కూడా దుర్గామాత వద్ద కులాలకు మతాలకు అతీతంగా మైనార్టీ సోదరులు పూజలు నిర్వహించి అన్న ప్రసాద దాతగా నిలవడమే చారిత్రాత్మక విషయం అని ప్రజలందరూ కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శీలం క్రాంతి రెడ్డి,బింగి నరేష్,చిన్న సందీప్ రాజా,మల్ల భరత్,వంశీ,శ్రీకాంత్, శివ,తిలక్,సాయి,అఖిల్,బిట్టు, మాటూరి బాలేశ్వర్ ,అమానత్ ఇమ్రాన్ ,ఇర్ఫాన్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏడవ రోజు శ్రీమహా చండీ దేవిగా దర్శనం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా దర్శనం ఇచ్చారు.ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు కుంకుమ పూజ జరిపించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ ను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై రెడ్డి జాగృతి సంస్థ కుట్ర

- షాద్ నగర్‌లో బీసీ జేఏసీ నేతల నిరసన




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 9 ను ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి సంస్థ హై కోర్టులో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తగ్గించాలని వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ బహుజన నేతలు ప్లక్ కార్డులు చెతపట్టుకొని రెడ్డి జాగృతి సంస్థ కు వ్యతిరేకంగా నినాదాలు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ (ఈడబ్ల్యుసి) కోట పది శాతం విద్య ఉద్యోగాల్లో పెంచినప్పుడు దానిని బీసీలు ఎప్పుడూ కూడా వ్యతిరేకించలేదు కానీ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయంపై రెడ్డి జాగృతి సంస్థ కోర్టుకు వెళ్ళడంలో అంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు వెంటనే ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని కోరారు అదేవిధంగా బిసిలకు విద్య ఉద్యోగాల్లో రాజకీయాలలో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు సమాజంలో రెండు వర్గాల మధ్య అలజడి సృష్టించే విధంగా పూనుకుంటున్న రెడ్డి జాగృతి సంస్థ ను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ బహుజన నేతలు టీజీ.శ్రీనివాస్ రవీంద్రనాథ్ అర్జునప్ప నర్సింలు గౌడ్ కరుణాకర్ చంద్రశేఖరప్ప వెంకటేష్ శంకర్ శ్రీను నర్సింలు నరేష్ రామలింగం శేఖర్ గౌడ్ వలిగ కృష్ణ బిజిలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:**బీసీ లకు 42% రిజర్వేషన్స్ అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయడం బీసీ బిడ్డలుగా సంతోషపడుతున్నాము.స్థానిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి మండలి,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ వెనుకబడిన వర్గాలకు 42% చట్ట సభలలో ప్రాతినిధ్యం ఉండాలి అని ఇచ్చిన హామీ మేరకు,ఎన్ని ఆటంకాలు ఇబ్బందులు ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ తన నిజమైన చిత్తశుద్ధిని నిలబెట్టుకొని సాధ్యమైనంత వరకు చట్ట పరంగా వెళ్ళాలి అనే ఆలోచనతో ప్రత్యేకమైన జీవో ను విడుదల చేయడం జరిగింది. వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందటం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని మరోసారి చేసి చూపించిన కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి రవాణ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు మరియు ఎమ్మెల్సీలకు,కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేస్తు పాటిమట్ల, దాచారం,సదర్శపూర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పాటిమట్ల ఎక్స్ రోడ్డులో బాంబులు కాల్చి, స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్త పరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాటిమట్ల,సదర్ షాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య,పల్లెర్ల భాస్కర్, సీనియర్ నాయకులు గుండా రాములు,జీనుకాల మల్లయ్య, కప్పల లింగయ్య,చల్ల యాదయ్య,దండేబోయిన సత్తయ్య,కురిమెటి ఎల్లయ్య, ఆకుల బిక్షం,రచ్చ వెంకట్ రెడ్డి, కురిమెటి విక్రమ్,కురిమెటి యాదయ్య,కురిమెటి కిష్టయ్య, నాగపూరి సత్తయ్య,చిరుమర్తి శంకర్,సిరిపురం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత శక్తితో మంతపురి కుమ్మర సంఘం కొత్త కమిటీ బాధ్యతలు స్వీకరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఆదివారం రోజున కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో,జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ జీవిలిక పల్లి సత్యనారాయణ, కొరుటూరి ఉపేందర్ ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా కొరుటూరి కిష్టయ్య,అధ్యక్షులు కోరుటూరి సిద్ధులు,ఉపాధ్యక్షులు కొరుటూరి చిన్న సిద్ధులు,ప్రధాన కార్యదర్శి కొరుటూరి రామచంద్రయ్య,కోశాధికారి కొరుటూరి పెద్ద రాములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుధీర్ మాట్లాడుతూ కుమ్మరి కుల ఐక్యత,అభివృద్ధి, భవిష్యత్తు తరాలకు మద్దతు అందించడమే మా ప్రధాన లక్ష్యం. గ్రామ స్థాయిలో ఎన్నుకున్న ఈ కమిటీ కులస్తుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంది. ప్రతి సభ్యుడు సమాన హక్కులు, గౌరవం పొందేలా సంఘం ముందుకు నడుస్తుంది అని తెలిపారు.గ్రామ కుమ్మర కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్,గంగాధరి కిరణ్ కుమార్,పటేల్ గూడెం గ్రామ అధ్యక్షుడు గణేష్,శరాజీపేట గ్రామ అధ్యక్షుడు శనిగరం రవీందర్,కోరుటూరి ప్రభాకర్, కోరుటూరి బిక్షపతి,కోరుటూరి సుధాకర్,కొరుటూరి పరశు రాములు,కోరుటూరి మధు, కొరుటూరి సతీష్,కోరుటూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ యాదవ్ సేవలు ఎనలేనివి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 28:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నపేట మండల నీర్నెముల గ్రామ మాజీ సర్పంచ్ తిరుగుడు వెంకటేష్ యాదవ్ 15 వ వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం కాంగ్రెస్ పార్టీ నీర్నెముల గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్ మాట్లాడుతూ వారి సేవలు మరువలేవని ప్రజలమన్ననలు పొందిన మహా నేతగా కీర్తి గడించారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల రాజు, నోముల ప్రవీణ్, ఆవుల పర్వతాలు, ఆవుల క్రాంతికుమార్, నోముల చిరంజీవి,స్వామి సామాజిక కార్యకర్త నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్



**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 28:** బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి వెలుగు నింపే సాంప్రదాయ పండుగలలో బతుకమ్మ పండుగది ప్రత్యేకస్థానమని ఆయన పేర్కొన్నారు. ఆడపడుచుల ఆటపాటలతో, పూల హరిత సోయగంలో ఈ వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు.

# కీర్తి రత్న పురస్కారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి పరమేష్



**పెద్దవంగర సెప్టెంబర్28(తొలి అక్షరం):** మండలంలోని వడ్డెకొతపెల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న పరమేష్‌కి హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నందు "భవాని సాహిత్య వేదిక కరీంనగర్ వారు ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం సాహిత్యానికి చేస్తున్న కృషి నీ ప్రశంసిస్తూ వారి సేవలకి గుర్తుగా " కీర్తి రత్న "పురస్కారం ప్రధానం చేయటం జరిగింది ఈ పురస్కారాన్ని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తిత్వం తెలియచేసినారు

# బాధితులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






**పెద్దవంగర సెప్టెంబర్ 28 (తొలి అక్షరం):** మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనపురం లక్ష్మీనారాయణ నేడు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ .సీనియర్ నాయకులు శ్రీరామ్ సుదీర్.తదితరులు పాల్గొన్నారు

# 29 అడుగుల్లో గణపసముద్రం



**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 28:** మండల కేంద్రంలోని కాకతీయ చారిత్రక గణపసముద్రం సరస్సు నీటిమట్టం ఆదివారం 29 అడుగులకు చేరుకుంది. గత 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పై గ్రామాల నుంచి వరద నీరు నిండుగా వస్తోంది. సరస్సు మత్తడి ఎత్తు 30 అడుగులు ఉండగా, మరో ఒక్క అడుగు నీరు చేరితే గణపసముద్రం మత్తడి పోసే అవకాశం ఉంది.

# మృతుని కుటుంబానికి బియ్యం అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో పంగ యాదగిరి ఇటీవలే మరణించినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో వారి కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందనపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఫేమస్ చికెన్ సెంటర్ ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి ఆలేరు పట్టణ కేంద్రంలో ఫేమస్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో శ్రీమహా చండీ దేవి అలంకరణలో దర్శనం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఏడవ రోజున శ్రీ మహా చండీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనము ఇచ్చారు. సిద్ధాంతి పాండురంగ శాస్త్రి పర్యవేక్షణలో గుమ్మడి శ్రీ కనకదుర్గ–ప్రసాద్ రావు,బొంకూరి భాగ్యమ్మ – భాగ్యలక్ష్మి –మల్లన్న దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్,సుధాకర్,బాలరాజు,బైరి వెంకన్న,నలవాల నరసింహులు, వెంకటేశం,పార్వతి లింగమూర్తి, శేఖర్,రాజు,ప్రశాంత్ రెడ్డి,మహేష్ గౌడ్,రాజయ్య గౌడ్,జగన్, పాండు,భాస్కర్,రవి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కుర్రారం చెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కుర్రారం గ్రామ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత కొన్ని ఏళ్లుగా చెరువు యొక్క మత్తడి కూలిపోవటంతో చెరువులు నిండి నీరు నిల్వలేక ఇబ్బంది జరిగింది. ఈ నేపథ్యంలో బీర్ల అయిలయ్య సహకారంతో చెరువు అలుగు వద్ద మట్టితో కట్టను వేయంచారు. దీంతో నీరు బయటకు వెళ్లకుండా చెరువు నిండు కుండాలగా మారి కళకళ లాడుతుంది.ఈ సందర్భంగా గ్రామస్థులు,రైతులతో కలిసి బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు.



## శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ అందజేసిన తొర్ర విష్ణు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ కావాలి అని తెలియజేయగానే తొర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త మరియు సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ అయిన తొర్ర విష్ణు తమ సహృదయతను చాటుతూ స్వచ్ఛందంగా ఫర్నిచర్ అందజేయడం జరిగింది. వారి దాతృత్వానికి శివాజీ యువజన మండలి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి సేవా భావనకు అభినందనలు తెలిపి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,రాచమల్ల సత్తయ్య,రంగ శ్రీను,ఎలగందుల శ్రీను,కోరే వెంకన్న,యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,మురారిశెట్టి వెంకన్న,తవిటి వెంకన్న,సాధు కార్తీక్,కోరే మహేష్,పంజాల వివేకానంద,పంజాల రాజు,నాతి వినయ్,కోరే హరీష్,లోడి ప్రదీప్, ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

## బోస్ కో సేవ కేంద్రం ఆధ్వర్యంలో లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని నాలుగు గ్రామ పంచాయతీలు తిమ్మపురం, రాయిపల్లి, సర్వపల్లి,ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోనీ నేతాజీ యువజన సంఘంలో బోస్ కో సేవ కేంద్రం ఆధ్వర్యంలో లింగ సమానత్వం అవగాహన సదస్సుపై ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ బత్తిని అంబేద్కర్ మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు అన్ని విధాలుగా పురుషులతో సమానంగా పోటీ పడే విధంగా తయారు కావాలి అని అన్నారు. ప్రతి ఒక్క మహిళ కూడా రాజకీయాలలో రాణించాలి అని అన్నారు.నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వం పై మహిళలకు అవగాహన కల్పించారు.సమాజంలో మహిళలకు ఉన్న హక్కుల గురించి వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ శిరీష, బాస్కో సేవా కేంద్రం సభ్యులు మధుసూదన్ రెడ్డి,మురళి కృష్ణ, తాజామాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్,నేతాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంతో పురాతన ఆధ్యాత్మిక దేవాలయం ఎలికట్ట అమ్మవారు

- అంబా భవాని మాతా ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి
- నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అమ్మ వారిని దర్శించుకున్న" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** ఎలికట్ట అమ్మవారు ఎంతో పురాతన ఆధ్యాత్మిక దేవాలయం అని,అమ్మవారి ఆశీర్వాదాలు ప్రతిఒక్కరి పైన ఉండాలని,ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు.దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా అమ్మ వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ ఆలయానికి మా కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని గతంలో ఈ యొక్క దేవాలయ అభివృద్ధి కోసం మా నాన్న గారు పనిచేసినట్లు గుర్తుచేసుకున్నారుఅంబా భవాని మాతా దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ డీకే అరుణమ్మ తో మాట్లాడి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.వారిని ఆలయ సిబ్బంది మరియు పాలకవర్గం తమను శాలువాతో సత్కరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారువారి వెంట బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్,సీనియర్ నాయకులు ఇసునాతి శ్రీనివాస్,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నర్సింహ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఇటీవల గొర్ల రవి అని వ్యక్తి గుండెపోటుతో మరణించడంతో అతని కుటుంబానికి మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ద్వారా ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని ఫౌండేషన్ ముఖ్య సభ్యులు నీలం శేఖర్ గారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం తినే అన్నం ముద్దలో నాలుగు మెతుకులు పేదవారికి సహాయం చేయాలని లక్ష్యంతో మొదలైన ఫౌండేషన్ ద్వార నేటికీ 5000 కుటుంబాలకు సహాయం అందజేయడం అలాగే ఫౌండేషన్ లో ఉన్న 800 ఎనిమిది వందల మంది సభ్యుల సహకారంతో 15 కుటుంబాలకు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధికి మార్గం చూపే ప్రయత్నం నిరంతరం చేస్తున్నామని వీరి కుటుంబానికి ఫౌండేషన్ అండగా ఉంటూ పిల్లల చదువుల కొరకు కూడా మా ప్రయత్నం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి , వేముల సైదులు, మేడి పృధ్వి , భాష పాక వంశీ , నల్ల నవీన్ కుమార్ , గోర్ల బుచ్చమ్మ , గీత తదితరు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..




## ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ యాదాద్రి బోనగిరి జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం రోజున భువనగిరి వైఎస్సార్ గార్డెన్లో జరిగినవి.ఈ ఎన్నికలలో జిల్లాశాఖ కార్యవర్గ సభ్యునిగా ఆలేరుకు చెందిన ఒగ్గు క్రిస్టఫర్ ఏక గ్రీవంగా ఎన్నికయినారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు, ఎన్నికల అధికారులు డాక్టర్ టి.జ్ఞానేశ్వర్,టి.వీరేశం పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలేరు మండల శాఖ అధ్యక్షులు చింతకింది మల్లయ్య,సభ్యులు పరిగల రాములు,బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,సి.వి. రామ నర్సయ్య,వల్లాల మధుసూదన్, వంగాల సోమయ్య,రామ్మూర్తి, మనోహర్ రెడ్డి,జి నర్సయ్య,ఎం రాములు,లక్ష్మి నారాయణ, శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ క్రికెట్‌కు ఎంపికైన క్రాంతి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని గణేష్ క్రికెట్ అకాడమీ నుండి రాష్ట్ర ప్రాబబుల్స్ కు ఎంపికైన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పల్లె పాటి క్రాంతికి బికెటీ ప్రజపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రాంతికి 20,000 రూపాయలు క్రికెట్ కిట్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిగా డీసీపీ ఆకాంక్ష యాదవ్ పాల్గోన్నారు.ఈ సందర్బంగా వారు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రానున్న రోజులు నేషనల్ కి సెలక్ట్ కావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలొ ఉమ్మడి నల్లగొండ జిల్లా సెక్రటరీ అమీన్ బాబాబికెటీ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ.ఎన్ఏ స్పోర్ట్స్ చింగిచర్ల కోర కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్. ఏవీ కేతన్.ఆర్ సతీష్ కోచ్ తదితరులు పాల్గున్నారు.

## పల్లెర్ల గ్రామంలో స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం.బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పార్టీ కోసం నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో కోరే బిక్షపతి జిల్లా నాయకులు మామిడి శ్రీనివాస్ రెడ్డి,మండల సెక్రెటరీ జనరల్ గడ్డం దశరథ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గానగానిమల్లేష్ గౌడ్,జిల్లా నాయకులు నాయిని నరసింహారెడ్డి,ఎక్స్ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి,వండిపెట్టి మహేందర్ రెడ్డి, లోడి రాజేందర్ గౌడ్,మేడి లక్ష్మి రామ లక్ష్మయ్య,మంగ శ్రీనివాస్, జలపాల శేఖర్,అంబోజు నాగయ్య,నిమ్మరెడ్డి అశోక్ రెడ్డి, దండు ప్రసన్న,యాట వెంకన్న, దండు మల్లేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

**అన్నదాన వితరణ దాత హాకా మాజీ చైర్మన్ మచ్చ పద్మావతి శ్రీనివాసరావు**




**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాల్లో భాగంగా హాక మాజీ చైర్మన్ మచ్చ పద్మావతి శ్రీనివాస్ దంపతులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,మచ్చ వెంకట నరసయ్య, శ్రీపాల్ రెడ్డి గుండగాని వెంకన్న అల్వాల ఉపేందర్ గుండగాని వేణు ప్రజా ప్రతినిధులు భక్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజలందరూ ఆయురారోగ్యాలలు అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని చండీ ,గణపతి హెూమం, మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 28:** మాడుగుల పల్లి మండలం అభంగాపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం దుర్గామాత మహా చండి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బారువాది మహేష్ శర్మ వేద పండితులచే చండీ హెూమం మరియు గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా చలువ పందిరిలో కొలువైన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా దుర్గ భవాని ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి త్రిశక్తి స్వరూపిణిగా శ్రీ మహాచండీ అమ్మవారు ఉద్భవించింది. శ్రీ చండీ అమ్మవారిలో అనేక మంది దేవతలు కొలువై ఉన్నారు. శ్రీ మహాచండీ అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారటం, ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయని భక్తజనుల నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు మరియు జిల్లా మధు లక్ష్మయ్య వీరస్వామి జిల్లా ఎల్లయ్య చిలిపి రెడ్డి సైదిరెడ్డి చిలిపి రెడ్డి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చిన్న ముప్పారంలో ఘనంగా పురాతన బండ్లు తిరుగుడు పండుగ





**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 28:** ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కాకతీయుల కాలం నాటి సంప్రదాయంగా వస్తున్న బండ్లు తిరుగుడు పండుగ భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ ఏర్పుల నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవానికి గ్రామం నిండా గౌరీశంకర మేళాలు, వేదఘోషలు మార్మోగాయి.చైర్మన్ ఏర్పుల నరసింహ మాట్లాడుతూ – "మన పూర్వీకులు మొదలుపెట్టిన ఆచారాలను నిలబెట్టుకోవడమే మా లక్ష్యం. భక్తులందరి ఆశీస్సులతో ఈ పండుగను ప్రతి సంవత్సరం మరింత వైభవంగా చేస్తాం" అని అన్నారు.గుడి వేద పండితులు శ్రీనివాస్, వేణు తుదితరులు వేదమంత్రాలతో మహోత్సవాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. గ్రామస్థులు, భక్తులు గుంపులుగుంపులుగా వచ్చి స్వామివారిని దర్శించుకుని, పండుగలో భాగస్వాములై ఆధ్యాత్మిక ఆనందంలో తేలిపోయారు.

## యాదాద్రి జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)**

**సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 28:** యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలకు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపినారు సద్దుల బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ ఆడపడుచులకు చాలా గొప్ప పండుగని ఆడపడుచులు అందరూ కలిసి తమకు ఇష్టమైన గౌరమ్మ తల్లి పాటలు పాడుతూ ఆ బతుకమ్మ తల్లిని మనస్ఫూర్తిగా కొలుస్తారు గ్రామంలో ఉన్న ప్రజలు చాలా ఆనందంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ బతుకమ్మ తల్లిని కొలుస్తారు ఇంత గొప్ప పండుగ అయిన బతుకమ్మ తల్లి పండుగను యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలు మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల.మల్లేష్ గౌడ్ కట్టెకోల హనుమంతు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ గ్రామంలో దుర్గామాత మండపంలో పూజా, అన్నప్రసాద కార్యక్రమం

**పాల్గొన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**మహిళ సంఘమ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్నగర్ మండలంలో రాయికల్ గ్రామంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాత మండపాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాడిపల్లి వెంకట్ రెడ్డి, మహిళా సంఘమ్ అధ్యక్షురాలు యశోద, నాయకులు జయంత్ రెడ్డి, యాదయ్య, విష్ణు గౌడ్, వెంకటేష్, జి వెంకటేష్, రాఘవేందర్ గౌడ్, జిల్లెల నవీన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 6న చౌటుప్పల్‌లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాసభ

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి**

**ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 28:** వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 6 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నాలుగు మండలాల చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు.ఆదివారం రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఎంఆర్పీఎస్,విహెచ్పీఎస్,ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు నోముల




చిరంజీవి మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు, మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు.ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ అక్టోబర్ 6వ తేదీన చౌటుప్పల్ కు వస్తున్నారని అన్నారు.చౌటుప్పల్ లో రామన్నపేట,చౌటుప్పల్, పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం మండలాల పెన్షన్ దారుల సభ జరుగుతుంది అని ఈ సభకు రామన్న పేట మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ సీనియర్ తొలితరం నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ,ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ,ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ,ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్ నాయకులువంగాల మారయ్య మాదిగ,కాందాల దేవేందర్ మాదిగ,ఈర్లపల్లి రమేష్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, శివగాళ్ల కృష్ణ మాదిగ,నోముల కృష్ణ మాదిగ, నోముల స్వామి మాదిగ,మేడి మల్లేశం మాదిగ,ముత్యాల లింగయ్య మాదిగ,మేడి మత్స్యగిరి మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ 7వ వార్డులో దసరా సంబరాలు అదుర్స్

**• కాంగ్రెస్ యువనేత కొప్పునూరి ప్రవీణ్ ఔదార్యం... మహిళలకు బంపర్ బహుమతులు • బతుకమ్మలకు బంగారు, వెండి బహుమతులు. • వార్డులోని ఆడపడుచులందరికీ అమ్మవారి చీరల పంపిణీ • నేడు సాయంత్రం అన్నప్రసాదం, అక్టోబర్ 2న దసరా ఉత్సవాలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** షాద్ నగర్ మున్సిపల్ 7వ వార్డులో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి పూజలు, బతుకమ్మ సంబరాలకు అదనంగా.. మహిళలకు ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తూ వార్డు వాసుల అభిమానాన్ని చూరగొంటున్నారు కాంగ్రెస్ యువనేత కొప్పునూరి ప్రవీణ్ కుమార్. ఇక్కడి ప్రజలతో తనకున్న అనుబంధంతో గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా దసరా వేడుకలకు ప్రత్యేకతను జోడించారు. **బంగారు నాణేలు, వెండి ప్రతిమలు లక్కీ డ్రా ద్వారా.** దసరాను పురస్కరించుకుని ఈ నెల 29న నిర్వహించే చద్దుల బతుకమ్మ కార్యక్రమంలో వార్డు మహిళలకు బహుమతులు ఇవ్వాలని ప్రవీణ్ సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలందరూ 1.5 ఫీట్ల ఎత్తు ఉన్న పూల బతుకమ్మలతో సాయంత్రం 8 గంటలలోపు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మలన్నింటినీ లక్కీ డ్రాలో వేసి విజేతలను ఎంపిక చేయనున్నారు. లక్కీ డ్రా ద్వారా విజేతలుగా నిలిచిన ముగ్గురు మహిళలకు ఒక గ్రాము బంగారు నాణెం, మరో ఆరుగురు మహిళలకు అమ్మవారి వెండి ప్రతిమలను బహుమతిగా ఇవ్వనున్నారు. ఈ బహుమతులను ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేయనున్నారు. **కులాలకు అతీతంగా అమ్మవారి చీరలు..** ఈ బహుమతులు మాత్రమే కాకుండా, ఏడవ వార్డులోని ఆడపడుచులందరికీ అమ్మవారి చీరలను కూడా కొప్పునూరి ప్రవీణ్ పంపిణీ చేయనున్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా, ప్రజలందరి ఆదరాభిమానాలు పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రవీణ్ వెల్లడించారు అలాగే, నేడు సాయంత్రం 7 గంటల నుంచి అమ్మవారి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రవీణ్ కోరారు. ఇక అక్టోబర్ 2న దసరా ఉత్సవాల సందర్భంగా జమ్మి కార్యక్రమం, బాణసంచా వేడుకలలో కూడా వార్డు ప్రజలందరూ పాల్గొని తమ అభిమానాన్ని చాటుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని రాణించాలి

**• విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం • బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్28:** ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని, రాజీలేని కృషితో విద్యార్థులు జీవితంలో రాణించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఆకాంక్షించారు. పద్మశాలి ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా), ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పద్మశాలి ప్రతిభ పురస్కార్ – 2025' మరియు పద్మశాలి ప్రముఖులకు – రిటైర్డ్ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు, పద్మశాలి సోదరులకు అవార్డులను అందించారు.అనంతరం డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ....తెలంగాణలో పద్మశాలీలు జనాభాలో 3శాతం ఉన్నప్పటికీ,శాసనసభ్యుల సంఖ్య ఇద్దరికే పరిమితం కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలు, చేనేత కార్మికులు వివక్షతో వెనుకబడి ఉన్నారని తెలిపారు. విద్యార్థులైన మీరు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని, అదే విధంగా రాజకీయాలలో కూడా రాణించి చట్టసభలలో మన సంఖ్య పెరిగితే తప్ప న్యాయం జరగదని పేర్కొన్నారు.భావి భారత పౌరులుగా ఎదిగి, దేశ ప్రగతికి భాగస్వామ్యం కావాలని మరియు చట్టసభలలో కూడా పద్మశాలీలు ప్రాతినిధ్యం వహించే దిశగా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలని డాక్టర్ వన్నాల వెంకట రమణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందికట్ల స్వామి, పోపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీమంతుల శ్రీనివాస్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంది కామేశ్వర్, ప్రతిభ పురస్కార్ కన్వీనర్ గోషికొండ సుధాకర్, కోశాధికారి భైరి శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ అంబటి అజయ్, ప్రెస్ క్లబ్ చైర్మన్ గడ్డం కేశవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**ప్రముఖ పారిశ్రామికవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్**

**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 29:** రామన్నపేట మండల కేంద్రంలోని బోగారం గ్రామంలో దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి రామన్నపేట ఎస్సై డి నాగరాజు పాల్గొని పూజలు నిర్వహించారు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏడవ రోజున మహా చండి అవతారంలో ఉన్న దుర్గాభవానికి వేదమంత్రోత్సవాలతో చండీయాగాన్ని నిర్వహించారు. వేద పండితులు బోగారం గ్రామ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో



అష్టైశ్వర్యాలతో జీవించాలని దుర్గ భవానిని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంపల రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దేపూరి ఐలయ్య, మాజీ ఎంపిటిసి గోగు పద్మ సత్తయ్య యాదవ్, రామన్నపేట మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కందగట్ల రాహుల్ కుమార్, నేరటి రమేష్, యూత్ కమిటీ సభ్యులు కూనూరు మహేష్, గోవర్ధన్ రెడ్డి,నవీన్ రెడ్డి,గోగు సత్యనారాయణ, నేరటీ సురేష్,బోడుపల్లి శివప్రసాద్,బద్దుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే అడ్డుకోకుండా

# రేవంత్ రెడ్డి ఇంట్లో దాక్కున్నాడు

**అచంపేట బహిరంగ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ భాహిరంగ సభ**

**పాల్గొన్న జిల్లా మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి**

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు**

**ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి అచ్చంపేట 'జన గర్జన' సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే రేవంత్ రెడ్డి, పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 70 వేల కోట్లతో ఆల్మట్టి డ్యాం ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కాంగ్రెస్ కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత విధానాలను ఆయన ఎండగట్టారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యాం నిరుపయోగంగా మారతాయని కేటీఆర్ హెచ్చరించారు. రాజోలిబండ కోసం 2001లో కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు సుంకేసుల తూములను బాంబులతో పేలుస్తామన్న రాయలసీమ ఎమ్మెల్యేకు, వెయ్యి బాంబులతో మొత్తం బరాజ్‌ను తునాతునకలు చేస్తామని కేసీఆర్ ధీటుగా బదులిచ్చారని గుర్తుచేశారు. అలాంటి దమ్ము, తెగువ రేవంత్ రెడ్డికి లేవా అని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ, ఇక్కడ ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కర్ణాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి నల్లమల్ల పులి కాదని, ఆయనో నల్లమల్ల నక్క అని ఎద్దేవా చేసిన కేటీఆర్, కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90% పూర్తైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టిండన్నారు. మిగిలిన 10% పనులను పూర్తి చేయడం లేదని విమర్శించారు.ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తో అచ్చంపేట నియోజకవర్గంలోని 90 వేల ఎకరాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు నీళ్లిచ్చిందన్న కేటీఆర్, మరో 70 వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు 1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కూడా మంజూరు చేసిందన్నారు. అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్, రేవంత్ రెడ్డి తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. అత్తకు రూ.4000, కోడలికి రూ.2,500 ఇస్తానని చెప్పి కుటుంబాల్లో చిచ్చుపెట్టారని, వృద్ధులకు రూ.4000 పెన్షన్ ఇవ్వకుండా రెండు నెలలు ఎగ్గొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కల్యాణలక్ష్మి కింద 8 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి 8 లక్షల తులాల బంగారం బాకీ పడ్డారని చెప్పారు. దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.44 వేలు బాకీ ఉన్నారని తెలిపారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతిలోని బ్రహ్మాస్త్రమని అన్నారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5000 ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు.కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయిన తెలంగాణ ప్రజలు నేడు గోస పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కనుమరుగైన యూరియా బస్తాల క్యూ లైన్లు మళ్లీ వచ్చాయని, లైన్లలో నిలబడి రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్-బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసి, నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరాక ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమని అన్నారు. ఈ రెండు పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి తన పిచ్చి చేష్టలతో, దిగజారిన భాషతో తెలంగాణ పరువు తీస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒకరోజు పేద రైతుబిడ్డ అని, మరోరోజు పోలీస్ పటేల్ మనవడినని చెప్పే రేవంత్ రెడ్డిలో ఒక అపరిచితుడు ఉన్నాడని ఎద్దేవా చేశారు.'గుడ్లు పీకి గోటీలాడుతా', 'పేగులు తీసి మెడలో వేసుకుంటా' అంటూ ఆయన మాట్లాడుతున్న భాష చూస్తే అసహ్యం వేస్తుందన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూ తెలంగాణ పరువును బజారుకీడుస్తున్నారని, హామీలపై నిలదీస్తే 'నన్ను కోసుకు తింటారా?' అని మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మాట తప్పిన రేవంత్ రెడ్డిని ఎన్నికల్లో రాజకీయంగా బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, అడ్డగోలు మాటలతో తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ సర్కార్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేటలో ఎవరో పార్టీ వీడారని బాధపడాల్సిన అవసరం లేదని, ప్రజల అభిమానం ఉన్న నాయకుడిని కేసీఆర్ త్వరలోనే పంపిస్తారని భరోసా ఇచ్చారు. తిరిగి కేసీఆర్ సీఎం కావాలంటే అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు బయలుదేరిన కేటీఆర్‌కు దారి పొడవునా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

---

# నవరాత్రులు శక్తికి ప్రతీక... మనస్ఫూర్తిగా ఆరాధిస్తే అమ్మవారు అన్ని కోరికలు నెరవేరుస్తుంది

**సాంప్రదాయ బద్ధంగా పండుగలు జరుపుకోవాలి**

**పతంజలి యోగ సెంటర్‌లో మహాలక్ష్మి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**సాయం సంధ్య వేళ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** నవరాత్రులు అమ్మవారి శక్తికి ప్రతీక, మహంకాళి రూపంలో అమ్మవారు ఉంటే భూల శంకరునిగా శివయ్య మన కోరికలన్నీ నెరవేరుస్తాడని, భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే అమ్మవారు అందరిని చల్లగా చూస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. పతంజలి యోగ సెంటర్ లో ఘనంగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఈరోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమీయగా సాయం సంధ్య వేళ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా వేద పురోహితులు తీర్థప్రసాదాలను అందించి అమ్మవారి ఆశీస్సులు అంజయ్య యాదవ్ కు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. అనంతరము దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులైన గోవిందు శ్రీనివాసచారి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, టాప్ సన్ వెంకటేష్, చింతలపల్లి నరసింహారెడ్డి, గంతల నాగరాజు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు శాలువా కప్పి సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి శక్తి అనంతమైనదని, శరన్నవరాత్రుల్లో అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిస్తుందని, ప్రతి రూపంలో ప్రజలందరి కోరికలు నెరవేరుస్తుందని, పండుగలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని, బతుకమ్మ పండుగను కూడా డీజే సౌండ్ లతో కాకుండా సాంప్రదాయ బద్ధంగా చప్పట్లతో ఆడుకోవాలని, బతుకమ్మ పండుగ తీరోక్క పూల పండుగ అని, సైన్స్ పరంగా ప్రతి పువ్వు ఔషధ గుణాలు కలిగి ఉంటుందని మన సాంప్రదాయాన్ని మనమే పరిరక్షించుకొని ముందు తరాలకు అందజేయాలని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు ఎల్కుర్తి వీరేశం గుప్తా, మాజీ కౌన్సిలర్లు ప్రేమలత యుగంధర్, కౌసల్య జూపల్లి శంకర్, పిల్లి శారద శేఖర్, చీపిరి రవి యాదవ్, నక్కల వెంకటేష్ గౌడ్ తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, అధిక సంఖ్యలో మహిళలు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఎన్నారం గ్రామంలో ఏడవ రోజు మహా చండీగ పూజలు అందుకున్న అమ్మవారు





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 28:** రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొండూరు శంకర్ సారధ్యంలో అమ్మవారు ఏడవ రోజు మహా చండీగ పూజలు అందుకున్నారు ఈ పూజాలో సల్లభిక్షం దంపతులు కమిటీ సభ్యులు సురేష్ నరేష్ పరమేష్ శేఖర్ అంబిక వైష్ణవి వసంత శ్రీనివాస్ యోగానంద శివ మల్లేష్ మల్లేష్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

---

## స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ ఆలోచన విధానం గట్టి పునాది వేసింది

**• డాక్టర్ మంగంపల్లి హుస్సేన్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), సెప్టెంబర్28:** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో భగత్ సింగ్ ఆలోచన విధానం ఒక గట్టి పునాది వేసిందని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఆర్ఎస్ ఎస్జెఎస్ఎస్సిఐ) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగంపల్లి హుస్సేన్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగంపల్లి హుస్సేన్,టీం సభ్యులతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారత స్వాతంత్ర్య ఉద్యమాలలో భగత్ సింగ్ చూపిన తెగువ,ఆయన ఆలోచన విధానం, పాత్రను నేటి యువత పూర్తిగా ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ జాయింట్ సెక్రెటరీ బద్దె వీరభద్రం,మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు పోతుల దిలీప్‌లు పాల్గొన్నారు.

---

## బస్టాండ్‌లో ప్రయాణికులు జాగ్రత్త

**• విలువైన వస్తువులపై దృష్టి పెట్టండి**


**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో, తొర్రూరు ప్రతినిధి ( సాంబ పస్తం),సెప్టెంబర్28:**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బస్టాండ్‌లో ఇటీవల జరిగిన ఒక సంఘటన నేపథ్యంలో ప్రయాణికులు తమ వ్యక్తిగత వస్తువులు,నగదు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బస్సు ఎక్కే సమయంలో లేదా ప్రయాణానికి సిద్ధమవుతున్నప్పుడు తమ బ్యాగుల పట్ల,విలువైన వస్తువుల పట్ల తగిన శ్రద్ధ వహించాలి.**ముఖ్యంగా గమనించాల్సిన అంశాలు:** బస్సు ఎక్కుతున్నప్పుడు లేదా దిగుతున్నప్పుడు రద్దీని ఆసరాగా తీసుకుని కొందరు వ్యక్తులు అపహరణకు పాల్పడే అవకాశం ఉంది. నగదు, మొబైల్ ఫోన్లు, ఆభరణాలు వంటి విలువైన వస్తువులను ఇతరులకు కనిపించకుండా సురక్షితంగా ఉంచుకోవాలి. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే బస్టాండ్‌లోని సెక్యూరిటీ సిబ్బందికి లేదా పోలీసులకు సమాచారం అందించాలి. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండి, తోటివారి కదలికలను గమనిస్తూ తమ వస్తువులను కాపాడుకోవాలని కోరడమైనది.ఇటువంటి సందర్భాలలో ప్రయాణికుల సహకారం, అప్రమత్తతే నేరాల నియంత్రణకు దోహదపడుతుంది.

---

## అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కందిమల్ల గోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 28:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమానికి కందిమల్ల గోపాల్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నవితరణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భవానీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారుఅదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నీ పాట పంచామృతం.. మా నోట ఆవిష్కృతం..







**● గాన గంధర్వుడు ఎస్పీ బాలు పాటలతో ఆయనకు ఘన నివాళి.. ● ఎస్పీ బాలు వర్ధంతినీ పురస్కరించుకొని గీతాలతో అలరించిన కళాకారులు.. ● శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్.ఎస్.కే.పీ) ఆధ్వర్యంలో కార్యక్రమం.. ● ఈల పాటలతో అలరించిన "ఈల కోకిల" రోజా మధిర.. ● ప్రత్యేక ఆకర్షణగా షాద్ నగర్ జర్నలిస్ట్ కెపి.. ● ముఖ్య అతిథిగా హాజరైన టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్ ● ఆద్యంతం ఆసక్తిగా స్వరఝరి**

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 28:** ప్రతి ఒక్కరూ అంగీకరించి తీరాల్సిన నిజం.. గాన గంధర్వుడు కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాట పంచామృతం.. అందుకే వర్తమాన కళాకారులందరూ ఆయన పాటలనే ఆలపించి ఆయన వర్ధంతికి నివాళులుగా అర్పించారు.. బాలు పాడిన అత్యద్భుతమైన తెలుగు, హిందీ పాటలతో అలరించారు. శ్రీ సరస్వతీ కళా పీఠం (ఎస్.ఎస్.కే.పి) ఆధ్వర్యంలో కేపీ హెచ్ బిలో గల "ప్రికాస స్టూడియో"లో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. కళా పీఠం నిర్వాహకురాలు రోజా మధిర, వేణుగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలు పాటల పూతోటలో బాలు స్వర సుగందాలను వెదజల్లాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ), విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భావనారాయణ కళాకారులను సత్కరించారు.కళా పీఠం అధినేత్రి రోజా మధిర తన కీల గానంతో శంకర నాదశరీరాపర పాటను అమోఘంగా పాడగా జర్నలిస్ట్, కళాకారుడు ఎండి ఖాజాపాషా (కేపి), శ్రీరామ నీ నామము ఎంతో రుచిరా.. అనే భక్తి గీతంతో కార్యక్రమం ప్రారంభించడం విశేషం. **స్వరాల వరాలు..** ఎన్నిసార్లు విన్న హృదయానందాన్ని కలిగించే ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటలను మరోసారి పాడి కళాకారులు అలరించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు రోజా మధిర ఓంకార నాదాలు సంధానమౌ గానమే శంకరాభరణం.. అనే పాటను ఈలపాటగా పాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. అదేవిధంగా స్వప్న వేణువేదో పాటను కూడా.. ఆమె ఈలపాటగా పాడి ఆకట్టుకున్నారు. ఇక శంకరనాథ శరీరాపర.. అంటూ గొట్టిపాటి రామారావు, పల్లవించవా నా గొంతులో.. అంటూ జయప్రభు (జేపీ), ప్రణయ రాగ వాహిని.. అంటూ రామారావు, రత్నకుమారి, ఇంటింటి రామాయణం వింతైన ప్రేమయణం.. అంటూ కేపి, రమణి, కలిసే కళ్ళలోన.. అంటూ జయప్రభూ, రోజా మధిర, ఒక దేవత గుడిలో అంటూ రత్నా , రామారావు, కురిసింది వాన నా గుండెలోన.. అంటూ జేపీ, రమణి అలరించారు. రామారావు ,జెపి ల కాంబినేషన్లో ఎన్నాళ్లో వేచిన ఉదయం.. రామారావు, రోజాల ఇందువదన కుందరదన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి తిరిగి కార్యక్రమాన్ని కొనసాగించారు. దేవీ మౌనమా శ్రీదేవి మౌనమా అంటూ సబితా , జెపి, ప్రియరాగాలే గుండెలోన పొంగుతున్న ఈ వేళ.. అంటూ రామారావు, రోజా, నింగి నేల ఒకటాయనే అంటూ రత్నకుమారి ,రామారావు తమ గానామృతాన్ని కొనసాగించారు. ఇక రామారావు, జర్నలిస్ట్ కెపిల ఆధ్వర్యంలో ప్రతి రాత్రి వసంత రాత్రి పాట ఆకట్టుకుంది. అలాగే జర్నలిస్టు కేపీ ప్రత్యేకంగా మైనే ప్యార్ కియా సినిమాలోని మేరే రంగు మే, ఏక్ దూజే కేలియే సినిమాలోని తేరే మేరే బీచ్ మే.. లాంటి హిందీ పాటలతో ఆకట్టుకున్నారు. పీపుల్స్ ఎన్కౌంటర్ సినిమాలోని ముక్కలైన రెక్కలతో.. విప్లవ పాట కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. ఇక అందెల రవళిది పాట కార్యక్రమాన్ని ఆకట్టుకుంది... నేనీదరిని నువ్వాదరిని.. పాటలతో రామారావు ఆకట్టుకోగా, మొదటిసారి ముద్దు పెడితే, ఊరికి చెప్పకు.. వంటి హుషారైన పాటలతో కేపీ, సబితలు దుమ్ము దులిపారు. యమగోలలోని ఆడవే అందాల సురభామిని పాటను రామారావుతోపాటు రోజా, రత్న కుమారి, రమణి పాడి మైమరిపించారు. ఇక కేపి, జెపి లు కలిసి పాడిన దళపతి సినిమాలోని సింగారాలపైరులోన పాట కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేపీ తో కలిసి రత్నకుమారి పాడిన నవ్వవే నా చెలి పాట కూడా ఆలరించింది. స్నేహమేరా జీవితం రామారావు పాడి సభలో చప్పట్లు కొట్టించారు. అధ్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో పాటలు పరవశింపజేశాయి. గాన ప్రియులను పులకింపజేశాయి.

**అద్భుతం.. అమోఘం..** బాలు గారి పాటలతో అధ్యంతం అద్భుతంగా, అమోఘంగా పాడి గాయకులు ఆకట్టుకున్నారని సినీనటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ) అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేపీ ఎంత బిజీగా ఉంటారో తనకు తెలుసని అయినా పాటలను విపరీతంగా ప్రేమిస్తాడు కాబట్టి ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి సమయం కేటాయించాడని ప్రశంసించారు. ఇక్కడ అందరూ చిన్న పిల్లల్లా మారిపోయి సంతోషంగా పాటలు పాడుతుంటే ఎంతో ఉల్లాసంగా అనిపిస్తుందని అన్నారు. నిర్వాహకురాలు రోజా మధిర పాడిన ఈలపాటను ప్రత్యేకంగా అభినందించారు. తనను సొంత సోదరుడిలా భావిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది భావనారాయణ మాట్లాడుతూ గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరిట ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. గంగిగోపాలు గరిటెడైనను చాలు.. అన్న రీతిలో గాయకులంతా మంచి మంచి పాటలను ఎంపిక చేసుకొని పాడారని ప్రశంసించారు. ఒక పిల్ల కాలువగా మొదలై సప్త సముద్రాలుగా మారిన బాలు ప్రతి గాయకుడికి ఆదర్శమని అన్నారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ కళాపీఠం ద్వారా పాడే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చిన ఈ కార్యక్రమం ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు. ఎవరి పాట విని నిత్యం పరవశిస్తామో అలాంటి గానగంధర్వునికి ఈ పాటలను అంకితం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చి పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన కళాకారులు అందరికీ నిర్వాహకురాలు రోజా మధిర, వేణుగోపాల్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వేణుగోపాల్, షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

**పేదలకు జరిగే మేలును ప్రతిపక్షాలు అడ్డుకోవద్దు**

**ప్రతిరోజు మధిర నియోజకవర్గం పనులు రివ్యూ చేసే పడుకుంటాను**

**బోనకల్లు మండలం నారాయణపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**









**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 28:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇచ్చి ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్కసారి కూడా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, గత ప్రభుత్వ పెద్దలు గ్రూప్ వన్ నియామకాలపై తప్పుగా మాట్లాడి కోర్టు దాకా తీసుకువెళ్లారని అన్నారు. పారిశుద్ధ కార్మికులు, పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉంది అన్నారు. చేసిన పనులు చెప్పుకునే సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు పనులు చేసుకుంటూ ముందుకు పోవడమే తెలుసు కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే ప్రచారాలతోనే బతికేస్తాయి అన్నారు. ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తుంటే ఒంటరి చిన్న గది ఎవరికి సరిపోతుంది, అల్లుడు వస్తే ఎట్లా మేం అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దమనిషి చెప్పడంతో ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు శాసనసభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి అడిగితే కట్టకుండానే, పంచకుండానే 90 శాతం ఇల్లు పంపిణీ చేశావని ప్రకటనలు చేశారు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశామని చెప్పుకున్నారని వివరించారు. ప్రజల దీవెనతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం వాళ్లలాగా లేదు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోపే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, గ్రూప్ వన్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి నియామకం చేపట్టామని తెలిపారు. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నేర్పిస్తాం అంటే నోరు వెళ్ళబెట్టారు. సంవత్సరాల కాలంలోనే సర్వే చేసి నిజమైన పేదలకు ఇల్లు నిర్మిస్తున్నాం. మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 22, 500 కోట్లు ఖర్చు చేస్తున్నవని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండరాదు అనేది మా ప్రభుత్వ ఆలోచన అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుంటే అభినందించాల్సింది పోయి సక్రమంగా జరగడం లేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబం బాధ్యత మాదే అని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలకు జరిగే మేలును రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిందేనని కానీ జరిగే పనిని జరగడం లేదు అన్నట్లు ప్రచారం చేసి గందరగోళం సృష్టించవద్దు అన్నారు. 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి లేదంటే పాదయాత్ర చేస్తామని మధుర పట్టణంలో ఓ పెద్దాయన ప్రకటించారు. ప్రకటన చేసే ముందు వారికి కనీసం తెలియాలిగా 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి సంకలు గుద్దుకుంటే కాదు నిధులు కేటాయించాలి టెండర్లు పిలవాలి స్టాఫ్ ను రిక్రూట్మెంట్ చేయాలి అప్పుడే రోగులకు మేలు జరుగుతుంది పనులు పూర్తి చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించడం సరే ఇది కాదు అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతిరోజు రాష్ట్రంలో నేను ఎన్ని పనులు చేస్తానో మధుర నియోజకవర్గం లో దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పనుల పూర్తికి అదే రీతిలో కష్టపడతానని అన్నారు. మధుర నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి సమీక్షించి ఆ తర్వాతే నిద్రపోతాను. మధుర నియోజకవర్గంలో చేపట్టిన పనులు ఎక్కడిదాకా వచ్చాయి ఎక్కడ నిలిచిపోయాయి కారణాలు ఏంటో తెలుసుకొని పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాను, వారితో ప్రతిరోజు సమీక్షిస్తుంటాను అని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా మధురి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఉప ముఖ్యమంత్రి కాగానే మధురలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభివృద్ధి చేసుకుందాం ఎన్నికల అప్పుడు ఎవరి సిద్ధాంతాలు వాళ్ళు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడుగుదామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతాయి ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అందుకే ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రాన్ని తీసుకురాగలిగింది అన్నారు. ఇతర పార్టీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి కానీ మధిర ఎమ్మెల్యే ఏది చెప్తాడో అదే చేస్తారు అని నారాయణపురం ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మధుర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, గ్రంథాలయ ఉద్యమం వంటి వాటికోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర మధుర కి ఉంది ఈ నియోజకవర్గం ఆశామాషి నియోజకవర్గం కాదు అన్నారు. అనేకమంది నవ యువకులు ప్రాణత్యాగం చేయడంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల డిమాండ్ ను అర్థం చేసుకొని అవసరమైన బలం లేకున్నా శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రజా ప్రభుత్వం ప్రణాళిక అబద్ధంగా పనులు చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు జమ చేసాం. రాష్ట్రంలో 1.95 కోట్ల కుటుంబాలు ఉంటే 96 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరగడం లేదు అన్నారు. గతంలో రేషన్ షాపుకు బియ్యం రాగానే వాటిని బహిరంగ మార్కెట్లో అమ్ముకునే వారు అని గుర్తు చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కోసం 13500 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నాం సన్నధాన్యం సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. నారాయణపురం గ్రామంలో 455 విద్యుత్ మీటర్లు ఉండగా 365 మంది 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు వినియోగించుకుంటున్నారని తెలిపారు. మీ అందరి పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు ప్రతి సంవత్సరం కేవలం నారాయణపురం గ్రామస్తుల పక్షాన 33.60 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. గోదావరి కృష్ణ నదిపై పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నీళ్లు పారితేనే గ్రామాలు పచ్చగా ఉంటాయి రైతులు కూలీలు బాగుంటారు గ్రామం బాగుంటేనే విద్య వైద్యం అన్ని రంగాలు బాగుంటాయని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. లక్ష కోట్లతో కట్టిన కాలేశ్వరం కళ్ళముందే కూలిపోయింది అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు వనరులు కొల్లగొట్టి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తే తమ ప్రభుత్వం ఆర్థిక పాలన సంక్షేమ వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా సిద్ధం చేయాలని ఆలోచనతో ఉరుకులు పరుగులతో యావత్ క్యాబినెట్ పనిచేస్తుంది అన్నారు. మధుర నియోజకవర్గంలో ప్రతి నాయకుడు ఒక ఎమ్మెల్యేగా భావించి ఏ పనులు కావాలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారం లేకపోయినా అధికారులు వేధించిన ఏదో ఒక రోజు అధికారం వస్తుంది అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని భావించి తనతో పాటు నడిచిన అందరూ తనకు గుర్తు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ముందు తాను మొదటి నియోజకవర్గం అంతా పాదయాత్ర చేశాను ఈ నియోజకవర్గంలో ప్రతి అంగుళం తనకు తెలుసు అన్నారు. ఈ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తారు, ఎవరి పనితీరు ఏంటి, ఈ గ్రామంలో గుడి బడి ఎత్తిపోతల కరెంటు ప్రతి సమస్యను తాను రాసుకొని వాటిని తూచా తప్పకుండా పరిష్కరించేందుకు ప్రతిరోజు ప్రయత్నం